# హారర్ స్టోరీ

## కస్తూరి మురళీకృష్ణ

'మొత్తానికి రైలు దొరికింది. సీట్లో చేరగిలబడుతూ' అన్నాను సురేష్‌తో.

వారణాశిలో వర్షం పడితే రోడ్లన్నిటిలో మోకాళ్లలోతు నీళ్లు నిలుస్తాయని మాకు తెలియదు. నీళ్లు నిలవటమే కాదు. కరెంటు పోతుందనీ, చీకట్లో లైటు లేని ఆటో బోల్తా పడుతుందనీ మేము ఊహించలేదు.

అలా బోల్తాపడిన ఆటోలోంచి, ఒళ్లంతా తడిసి, చెత్తరోడ్డు నీళ్లన్నీ మింగి, చుట్టూ మూగిన వారి సహాయంతో లేచి నిలబడిన క్షణాన తిరుగు రైలు అందుతుందని అనుకోలేదు.

పెద్దగా ట్రాఫిక్‌జామ్ అయింది. చీకట్లో ఒకరి నొకరు తిట్టుకోవటమే తప్ప సమస్యను పరిష్కారం చేయాలని ఎవరికీ లేదు. ఓవైపు వర్షం కుండపోతగా పడుతోంది. మరోవైపు నీటి మట్టం పెరుగుతోంది. ఇంకోవైపు బళ్లన్నీ ఆగిపోయి ఉన్నాయి. మాకు రైలు టైము అవుతోంది.



# యమదూత పిలుపు

అందుకని దేన్నీ లెక్కచేయకుండా పరుగులాంటి నడక ఆరంభించాం. ఎక్కువ బరువులు మోయటం నాకు ఇష్టం ఉండదు కనుక మాకు బరువులు లేవు. మోకాళ్లలోతు నీళ్లలోంచి ఈదుకుంటూ, వాహనాల నడుమ నుంచి వీలయినంత వేగంగా నడుస్తున్నాం.

ఇంతలో ఓ కారు వచ్చి మా పక్కన ఆగింది.

'ఎక్కడికి వెళ్లాలి' పాన్‌మసాలా నోటి నిండా నిండగా, 'వ్వెవ్వెవ్వె' అంటున్నట్టున్న వాడి మాటలు అర్థం కావటానికి సమయం పట్టింది. ఈ వారణాశిలో ప్రతివాడి నోట్లో నిత్యాగ్నిహోత్రంలా నిత్య మసాలాలు నమలటమే.

'రైల్వేస్టేషన్. ఇంకో పది నిమిషాల్లో రైలు బయలుదేరుతుంది' కంగారుగా చెప్పాను.



'మరి నడుస్తున్నారేం? ఎగురుకుంటూ పోదాం' అన్నాడు.

'ఎంత? ఏమిటి?' అడగలేదు. కారులోకి దూకాను. కానీ కారులో కూచుని వాడిముఖం చూశాక 'ఎందుకు ఎక్కాన్రా బాబూ!' అనిపించింది.

వాడి డ్రైవింగ్ పరమచెత్తగా ఉంది. తాగినట్టున్నాడు. అడ్డువచ్చిన వాళ్లందరినీ ఆపి తిడుతున్నాడు. జాగాలేని సందుల్లోంచి కారును దూకిస్తున్నాడు. వీడి కారు యమపురికి 'ఫ్రీ టిక్కెట్టు' అనుకున్నాను.

నేనూ సురేష్.

కానీ స్టేషన్‌ముందు సరిగ్గా రైలు బయలుదేరటానికి ఒక నిముషం ముందు ఆపాడు. డబ్బులివ్వబోతే 'పైసలతో ఏంపని? పోయి రైలెక్కండి. నేను మంత్రం వేశా, మీరెక్కగానే స్టార్ట్ అవుతుంది. మీ కోసమే ఎదురు చూస్తోంది' అంటూ మళ్లీ వాగటం మొదలు పెట్టాడు.

డబ్బులిచ్చే సమయం వ్యర్థం అవటం తప్పిందనుకుని, వాడి మాటలు పూర్తి కాక మునుపే రైలు స్టేషన్ వైపు పరుగు ఆరంభించాం.

మేము స్టేషన్‌లో అడుగు పెడుతూండగానే కరెంటు పోయింది.

చిమ్మచీకటి. ఎవరినో అడిగాను. 'ఇదేనా?' అని. అదే అన్నట్టు తల ఊపాడు.

డబ్బాలు కూడా సరిగ్గా తెలియటం లేదు. వెతుక్కునే సమయం లేదు. ఎదురుగా ఉన్న దాన్లో దూకాము. ఎందుకంటే అప్పటికే రైలు కదలటం ఆరంభమయింది.

అదృష్టవశాత్తు మేము ఎక్కాల్సిన కంపార్ట్‌మెంట్‌లోకే ఎక్కాము.

రైల్లో కూడా లైట్లు లేవు. అంతా చీకటిగా ఉంది. బెర్తులపై నిశ్శబ్దంగా పడుకున్న వారిని చూస్తే శవాలు గుర్తుకు వచ్చాయి. నిద్రకూ, చావుకూ తేడా ఊపిరే కదా!

ఆ బోగీ ఓ శవాలగది 'మార్చురీ'లా ఉంది.

ఎందుకో భయం వేసింది. మా సీటు వెతుక్కుని కూచున్నతరువాత 'మొత్తానికి రైలు దొరికిందని' ఆనందం వ్యక్తం చేశాను.

'ఏమిటో ఈ రైలు విచిత్రంగా ఉంది. రైల్లో లైట్లు లేకపోవటం ఏమిటో?' చుట్టూ చూస్తూ అన్నాడు సురేష్.

'నాకూ అదే అర్థం కావటం లేదు. ఈ కంపార్ట్‌మెంట్‌లో ఏదైనా లూజ్ కనెక్షన్ ఉందేమో అన్నాను.

'రైల్లోనే కాదు. బయటకూడా లైట్లు కనపడటం

లేదు' కిటికీలోంచి బయటకు చూస్తూ అన్నాడు సురేష్.

'ఈ మధ్య వర్షాలు పడగానే గ్రిడ్లు పాడవుతున్నాయి. రాష్ట్రాలు రాష్ట్రాలు అంధకారమయం అవుతాయి అని జోక్‌గా అన్నాను.

'సురేష్ నవ్వలేదు.' ఇతర బోగీల్లో కూడా లైట్లు లేవు. వాటి నీడలు పడటం లేదు. అన్నాడు కిటికీలోంచి బయటకు చూస్తూ.

సమాధానంగా నేను ఆలోచించి ఏదో అనేలోగా, ఓ అమ్మాయి తుఫానులా పరుగెత్తుకు వచ్చి మా దృష్టిని మళ్లించింది.

చీకట్లో ఆమె స్పష్టంగా కనబడకున్నా ఆమె కళ్లల్లో భయం మాత్రం స్పష్టంగా తెలుస్తోంది.

'కిటికీ తలుపులు తెరచుకు కూచున్నాయి? మూసెయ్యండి' దాదాపుగా కసిరినట్టుంది. పిల్లలను హెడ్‌మాస్టర్ అదిలించినట్టుంది.

అంతేకాదు. మాకు మరోవైపు ఉన్న సైడ్ బెర్తులపై దూకి, పిచ్చిపట్టిన దానిలా కిటికీలు మూసేసింది.

ఆమె వైపే బిత్తరపోయి చూస్తున్న మమ్మల్ని చూసి మండిపడింది.

'ఏమిటలా చూస్తున్నారు' చెప్తే అర్థం కావటం లేదా? కిటికీ తలుపులు వేయండి' అరిచింది హిస్టీరిక్‌గా.

'ఎందుకని?' అడిగాను.

పిచ్చివాడిని చూసినట్టు చూసిందామె.

'దొంగల భయమా? లేక, పట్టాపై నుంచి ఎవరైనా రాళ్లు విసురుతారా?' అడిగాను.

ఢిల్లీ రూటులో ఇలా కిటికీలు మాయమని పోలీసులు చెప్పటం నాకు అనుభవమే.

'అయ్యో.... మీకు అర్థం కావటం లేదు. ఎలా చెప్పాలి?' దాదాపుగా ఏడుస్తూ తలకొట్టుకుంది ఆమె.

ఆమె ప్రవర్తన విచిత్రంగా ఉంది.'పోయిపోయి ఈ పిచ్చామె బారిన పడ్డామేమిటి?' అనిపించింది.

అంతలో ఆమె ఉలిక్కిపడి చూసింది.

ఏదో వినబడని శబ్దాన్ని వినాలని ప్రయత్నిస్తున్నట్టు, కళ్లు పైకెత్తి తలవంచి అటూ ఇటూ తిప్పింది.

'కెవ్వు'న కేక పెట్టింది. 'కీచు'మని అరుస్తూ పరుగెత్తింది.

మా ఇద్దరికీ అర్థం కాలేదు. కాస్త భయంగా అనిపించింది. ఆమె వెళ్లిన వైపే చూశామిద్దరం.

చీకటి తప్ప ఏమీ కనబడటం లేదు.

ఒకరివైపొకరం. చూసుకున్నాం. సురేష్ కళ్లల్లో భయం కనిపించింది. నేనూ లేచాను.

'చూసి వస్తాను' అన్నాను.

'వొద్దు' గట్టిగా చెయ్యి పట్టుకున్నాడు.

'భయం వద్దు. ఏమీ కాదు' అంటూ చీకట్లోకి నడిచాను.

'త్వరగా వచ్చెయ్యి. ఈ చీకట్లో నాకు ఒక్కడికీ భయం' అన్నాడు. ఇద్దరి దగ్గరా సెల్‌ఫోన్లు లేవు.

సిగరెట్లు తాగే అలవాటు లేదు. అందుకే చీకట్లో తడుముకుంటూ నడిచాను.

ఆశ్చర్యంగా అనిపించింది. ఆమె అంతగట్టిగా అరిచి పరుగెత్తితే ఎవ్వరూ కదలలేదు' అందరూ ఏవో మాటలు పడి ఉన్నట్టు పడి ఉన్నారు. శవాల మాటలు!

సన్నగా వణుకు ప్రారంభమయింది. చీకట్లో అడుగుతీసి అడుగు వేయటం కష్టంగా ఉంది.

అంతవరకూ లేని భయం చుట్టూ శవాలున్నాయన్న ఆలోచన రాగానే చుట్టు ముట్టింది.

బోగీ చివరి వరకూ వెళ్లాను.

ఆ అమ్మాయి కనబడలేదు. వెస్టిబ్యూల్ ఉపయోగించి పక్క బోగీలోకి పరుగెత్తిందేమో!

నాకూ వెళ్లాలని ఉంది. కానీ అడుగుతీసి అడుగు వేయటం కష్టంగా ఉంది.

ఇంతలో హఠాత్తుగా, చీకట్లోంచి అరుస్తూ ఆ అమ్మాయి మీదకు వచ్చింది.

'పెద్దగా అరిచాను. పక్కకు తప్పుకున్నాను. రోమాలు నిక్కపొడుచు కున్నాయి. ఆ అమ్మాయి నన్ను గమనించకుండా నన్ను దాటి వెళ్లి పోయింది.

ఎందుకో నాకు అక్కడ ఉండాలంటే భయం అనిపించింది. చీకట్లోంచి ఆమెని తరుముతున్నదేదో నాపైకి దూకుతుందేమోనన్న భయం నన్ను నిలవనీయలేదు. ముందుకు వెళ్లాలన్నా ఆలోచన మానుకుని నేను వచ్చిన దారే పట్టాను. ఈసారి నడవలేదు. పరుగుపెట్టాను.

చీకటిలోంచి ఏదో దూకుతుందన్న భయం పట్టి పీడిస్తుండడటంతో అడుగు తీసి అడుగు వేస్తూంటే గుండె దడదడ లాడుతోంది.

మా సీటు చేరుకునేసరికి ఎంతో రిలీఫ్‌గా అనిపించింది. ఒక యుగం గడిచినట్టనిపించింది. కిటికీలోంచి బయటకు చూస్తున్నాడు సురేష్.

'ఇటొచ్చిందా అమ్మాయి?' అడిగాను సురేష్ ముందు కూచుంటూ.

'ఏ అమ్మాయి?' అడిగాడు సురేష్ నా వైపు తిరిగి.

'అదే కిటికీ మాయమన్న అమ్మాయి'.

'ఆమెని వెతుక్కుంటూ వెళ్లింది నువ్వే కదా, కనబడిందా?'

'కనబడింది. నన్ను దాటి ఇటు పరుగెత్తుకుంటూ వచ్చింది. నువ్వేమన్నా చూశావా?'

'లేదు' అన్నా నా ఫ్రెండు నోరు తెరచుకుని ఉండిపోయింది.

'ఏమైందా?' అని ఆ వైపు చూశాను.

నా పైన ఉన్న బెర్తుమీద కూచుని ఉందా అమ్మాయి. మా ఇద్దరి దిక్కే వింతగా చూస్తోంది.

ఎందుకో ఒళ్లు జలదరించింది? రోమాలు నిక్కపొడుచుకున్నాయి. ఆమె చూపులు ఏదో అర్థం కాని భయాన్ని కలిగిస్తున్నాయి.

మా దృష్టి ఆమెపై పడగానే, ఆమె రహస్యం చేస్తున్నట్టు అంది. 'దాక్కోండి. దాక్కోండి' అని కిటికీ మాయమన్నట్టు సౌంజ్ఞ చేసింది.

ఆమె చెప్పిన విధానం భయపెట్టిందో, హఠాత్తుగా ఆమె పై బెర్తుపై ప్రత్యక్షం అవటం భయపెట్టిందే గాని, చకచకా కిటికీ తలుపులు వేసేశాడు. సురేష్ బుద్ధిగా.

అయినా ఆమె చూపు మారలేదు. 'దాక్కోండి. దాక్కోండి' అంది మళ్లీ గుసగుసగా.

'దేన్నుంచి దాక్కోవాలి?' అడిగాను. చికాకుగా భయపడటం తప్పనప్పుడు, కనీసం దేనికి భయపడుతున్నామో తెలిస్తే సగం భయం తగ్గుతుంది కదా!

ఆమె నా వైపు చూసింది. భయం భయంగా చుట్టూ చూస్తూ బెర్తు నుండి దిగింది. సురేష్ మీద కూర్చుంది.

'అదిగో' అది వచ్చేస్తోంది. అది వచ్చిందంటే అందరినీ చంపేస్తుంది. ముందు నన్ను చంపేస్తుంది' అంది కళ్లు పెద్దవి చేసి చెప్తూ.


'ఎవరిది? మీరెవరు? మీరు ఎటు వెళ్లాలి? అసలీ రైలు ఎటు వెళ్తోంది? మేమూ సికిందరాబాదు వెళ్లాలి? ఆ రైలేనా ఇది. మీరొక్కరే ఇలా అరుస్తూ పరుగెత్తుతున్నారు? అందరూ నిద్రలో ఉన్నారు. ఏమిటిది?' గబగబా అడిగాను.

ఆమె వాలకం చూస్తుంటే, ఇప్పుడో, ఇంకో క్షణమో గుండెలదిరేలా కేకలు పెడుతూ పరుగెత్తుతుందోనన్నట్టే ఉంది. ఆమె నా వైపు పిచ్చివాడిని చూసినట్టు చూసింది.

'మీకు తెలియదా? అది ఈ రైల్లోని అందరినీ చంపేసింది. నేనొక్కర్తినే మిగిలాను. దాన్నుంచి తప్పించుకున్నాను. మీరూ దిగిపోండి. త్వరగా. అదొచ్చేలోగా దిగిపోండి' చివరి మాటలు గబగబా అంది. కళ్లు అటూ ఇటూ తిప్పుతూ, ఏదో శబ్దం కోసం ఎదురు చూస్తున్నట్టు అంది.

'ఏమిటది అందరినీ చంపేసేది?' అడిగాను.

ఆమె మాటలు వింటూ ఆమెని చూస్తుంటే భయం వేస్తోంది. పరుగెత్తి పారిపోవాలనిపిస్తోంది. కానీ ఒక్క



క్షణం నిలిచి ఆలోచిస్తే ఆమె 'పిచ్చిది' అనిపిస్తోంది.

నా ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. హఠాత్తుగా కిటికీవైపు చూసింది. ఆమె కళ్లు పెద్దవి అయ్యాయి. చెయ్యి నోట్లో పెట్టుకుని కొరికి, అరుపును ఆపుకుంది.

ఆమె చూసినవైపు చూశాను నేను. అప్రయత్నంగా నా గొంతు నుంచి కేక వెలువడింది. శరీరం మొత్తం వణికిపోసాగింది. రక్తం గడ్డ కట్టింది. సురేష్ కూడా వణుకుతున్నాడు.

కిటికీ బయటనుంచి రెండు కళ్లు మమ్మల్నే చూస్తున్నాయి. అవి మనిషి కళ్లు కావు.

చీకట్లో నీలిరంగులో మిలమిల మెరుస్తూ పిల్లి కళ్లలా కనిపిస్తున్నా అవి తోడేలు కళ్లు.

గాలిలో కిటికీ పట్టుకుని తేలుతున్నట్టు కిటికీ వెంబడే పరుగెత్తు తున్నాయి ఆ కళ్లు.

'ఏమిటది?' అతి కష్టం మీద అడిగాను. గొంతెండిపోయింది. నాలిక పొడారి పోయింది.

ఆమె ఆ కళ్ల వైపే చూస్తోంది.

'అదే... అదే.. అదే...' అంటోంది. గట్టిగా అరవటానికి భయపడుతున్నట్టు.

'ఏమిటది?' అడిగాడు సురేష్. అతడి గొంతు వణుకుతోంది.

'అది దయ్యం తోడేలు. ఈ రైల్లో అందరినీ చంపేసింది'.

ఆమె మాటలు పిడుగుల్లా తాకాయి. ఏం చేయాలో తోచలేదు.

'ఎలా చంపింది?' అడిగాను. తోడేలు మావైపే చూస్తోంది. మేము దాని వైపే చూస్తున్నాం.

ఆమె వేలు గొంతు చుట్టూ తిప్పింది.

ఇంతలో కిటికీ దగ్గర కళ్లు మాయమై పోయాయి.

'ఏదీ అది?' అడిగాను చుట్టూచూస్తూ.

'అది లోపలకు వస్తుంది. చంపేస్తుంది. అందామె' వణికిపోతూ.

'ఎలా వస్తుంది. కిటికీ తలుపులు అన్నీ మూసేసి ఉన్నాయి కదా?' నా మాట నాకే బలహీనంగా వినిపించింది.

'దాన్ని ఏదీ ఆపలేదు' అంటూ లేచి నిలబడింది.

'ఏమైంది?' వణుకుతూ అడిగాను.

'అదిగో' అంటూ చూపించింది.

తోడేలు ఎటూపోలేదు. రైలు వెంబడి పరుగెత్తుతోంది. కానీ దాని చూపులు కిటికీ నుంచి కదలటం లేదు.

కిటికీ షట్టర్లు మూసేయటానికి కిటికీవైపు చేతులు సాచాలంటే భయంగా ఉంది. ఎక్కడ ఆ తోడేలు చేతులు పట్టుకుంటుందోనన్న ఆందోళన. అర్థం లేని భయం కలుగుతోంది. అయినా ధైర్యం తెచ్చుకుని గబగబా షట్టర్లు వేసేశాను.

'హమ్మయ్య' అని ఆమె వైపు తిరిగాను.

ఆమె కిటికీ వైపేచూస్తోంది. ఆమె చూపు చూస్తూంటే కిటికీ దాటి బయటకు చూస్తున్నట్టుంది.

'ఖళ్లు ఖళ్లు' మని పక్క 'బే' నుంచి శబ్దం అయింది. అద్దాలు పగిలిన శబ్దం అది.

సురేష్ నా వైపు చూశాడు. నేను ఆమె వైపు చూశాను.

ఆమె కళ్లు గిరగిర తిరుగుతున్నాయి.

ఏదో మా కిటికీని తడుతున్నట్టు శబ్దం వినిపించింది.

హఠాత్తుగా 'గుర్రుగుర్రు' మన్న శబ్దం వినిపించింది.

ఆ తరువాత జరిగింది చెప్పటానికి మాటలు రావటం లేదు.

మేము ఇద్దరమూ భయం భయంగా కిటికీవైపు చూస్తుండగా తోడేలు కిటికీలోంచి ఈ వైపుకు దూకింది. అద్దాలు వేసి ఉన్నాయి. షట్టర్లు వేసి ఉన్నాయి. అయినా అక్కడ ఏమీ లేనట్టు అది ఈ వైపుకు దూకింది.

అది ఈ వైపు కనబడగానే, అప్పుడే తెలివి వచ్చిన దానిలా అమ్మాయి గట్టిగా అరుస్తూ పరుగెత్తింది.

తోడేలు మమ్మల్ని పట్టించుకోలేదు. ఆమె వెంట దూకింది.

నేను వద్దనుకుంటూనే వాళ్లిద్దరినీ వెంబడించాను.

ఆ అమ్మాయి ముందు పరుగెత్తుతోంది. వెనుక తోడేలు పరుగెత్తుతోంది. ఆ అమ్మాయి బోగీ మలుపు తిరిగే సమయానికి తోడేలు గాల్లోకి ఎగిరింది.

ఆ అమ్మాయి పెద్దగా కేక పెట్టింది.

నేను పరుగెత్తాను వేగంగా.

నేను వెళ్లేసరికి ఆ అమ్మాయి మెడను చీలుస్తోంది తోడేలు.

ఇక నేను ఆలస్యం చేయలేదు. వెనక్కు తిరిగి పరుగెత్తాను అరుస్తూ 'సురేష్ చైన్ లాగు' అంటూ.

నేను మా బే చేరుకునేసరికి సురేష్ చైన్ లాగినట్టున్నాడు. కీచుమంటూ రైలు ఆగింది.

'పద దిగేద్దాం' అంటూ సురేష్ కోసం చూడకుండా నేను పరుగెత్తాను. తలుపు చేరుకున్నాను.

తలుపు రావటం లేదు. నాకు మొదటి నుంచీ రైలు బోగీలు తలుపులు తీయటం రాదు. ఎలా లాగినా రావటం లేదు.

ఇంతలో సురేష్ వచ్చాడు పరుగెత్తుకుంటూ... 'అది... అది... వస్తోంది' అన్నాడు.

గబగబా తలుపు తీశాడు.

నేను ముందు దూకాను.

దూకబోయిన సురేష్ ఆగిపోయాడు. కాదు. ఎవరో పట్టుకుని ఆపారు.

సురేష్‌ని పట్టుకున్నది లోపలకు అతడిని లాగింది.

నేను వెనుతిరిగి చూడలేదు. శక్తినంతా కూడదీసుకుని, వణుకుతున్న శరీరాన్ని అదుపులో పెట్టుకుంటూ వేగంగా పరుగెత్తాను.

రైలు పట్టాలపై రాళ్లను పట్టించుకోకుండా పరుగెత్తాను.

దూరంగా లెవెల్ క్రాసింగ్ దగ్గర వెలుతురు కనిపించింది.

ప్రాణం లేచి వచ్చింది.

ఎంత సేపయింది వెలుతురు చూసి!

గేట్‌మెన్ కునికి పాట్లు పడుతున్నాడు.

'ఏయ్... ఏయ్...' అరుస్తూ అతడిని చేరుకున్నాను.

ఉలిక్కి పడి లేచాడు.

'రైల్లో . తోడేలు...' అయాసపడ్డాను. సరిగ్గా మాట్లాడలేక పోతున్నాను.

'రైలా? ఇప్పుడేమీ రైలు లేదే?' అన్నాడతడు అయోమయంగా.

'రైలు... తోడేలు.. చైనులాగాం' అంటూ చెప్పాలని ప్రయత్నిస్తున్న నేను గేట్‌మన్ ముఖం చూసి ఆగిపోయాను.



## మీరే డిటెక్టివ్!?

**నిర్వహణ: అన్య**

### వేటలో అపశ్రుతి

వారాంతంలో, మిత్రులతో కలిసి వేట కెళ్లిన డిటెక్టివ్‌కు, అడవిలో ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. అతడు కూడా వేటకే వచ్చినట్టుంది.

శవపరీక్షలో బులెట్ తగిలిన వెంటనే అతడు మరణించాడని నిర్ధారించారు. బులెట్, ముందు పొట్టలో తగిలి, గుండెదాకా దూసుకుపోయింది. కేసును త్వరగానే పరిష్కరించారు పోలీసులు. అతడు, కొన్నాళ్ళక్రితం ఒక మిత్రునితో కలిసి హంటింగ్ లాడ్జిలో బస చేశాడు. సహజంగానే ఆ మిత్రుడి వాంగ్మూలం కూడా తీసుకున్నారు.

''దాచుకోవటానికేమీ లేదండి. నేనబద్ధం చెప్పటం లేదు. మేము మంచి మిత్రులం. నెలకోసారి యిలా వస్తుంటాం. ఒకే లాడ్జిలో వుంటాం. రెండు మూడు రోజులు గడిపి వెళ్లిపోతాం. నా మిత్రుణ్ణి కాల్చింది కూడా నేనే. కాని అది కేవలం ప్రమాదం.

''ఎలా జరిగిందంటే – ఈసారి, వారం రోజులు ప్రయత్నించినా మాకే మృగమూ దొరకలేదు. ఇంకెన్నాళ్లుంటాం. తిరిగి పోవాలనుకున్నాం. చివరి రోజున, నేను ఓ కొండపైన నిల్చుని అడవిలో జంతువుల జాడ కోసం గాలించాను. కింద నా మిత్రుడు నిల్చున్నాడు. కాసేపట్లో, నాకో కేక విన్పించింది. అది నా మిత్రుని అరుపే. ఓ ఎలుగుబంటి అతడి మీదికి దూకింది. ఏ మాత్రం ఆలస్యం చేసినా అది అతణ్ణి చంపేస్తుంది. మరో ఆలోచన లేకుండా నేను కాల్చాను. దురదృష్టవశాత్తూ బులెట్ నా మిత్రుడికి తాకింది. అయాం సారీ'' అన్నాడతడు.

''ఇది ప్రమాదం కాదు. ఉద్దేశ పూర్వకంగా చేసిన హత్యే'' అన్నాడు డిటెక్టివ్.

అతడా నిర్ణయానికెలావచ్చాడు?

**సమాధానం:** పై నుంచి తుపాకీ పేల్చితే, పొట్టలో తగిలి పైకెలా దూసుకుపోతుంది?

భయంతో అతని కళ్లు పెద్దవయ్యాయి. మనిషి వణికిపోతున్నాడు.

'బాబోయ్ దయ్యం' అంటూ పరుగెత్తాడు.

పిలవాలని అడుగు ముందుకేసిన నేను ఆగిపోయాను.

వెలుతురులో నన్ను నేను చూసుకున్నాను.

అంటే వారణాశిలో... ఏక్సిడెంట్‌లో... మేమిద్దరం.....????

వెనుక 'గుర్రు' మన్న శబ్దం వినిపించింది యమదూత పిలుపులా....

□